# ఆకాశ రామన్న


## - బొమ్మిడి అచ్చారావు

**అడల్ట్స్ ఓన్లీ!**

మెల్లగా మొదలై ఒకేసారి పెద్దగా కురుస్తోంది వర్షం! వర్షంతోబాటు గాలి కూడా తోడయ్యింది. కిటికీ తలుపులు కొట్టుకోవటం చూసి తలుపులు వేసి వచ్చి కూచున్నాడు చైతన్య.

అతనికీ వాతావరణంలోని అకస్మాత్తుగా వచ్చిన మార్పు చాలా ఆహ్లాదంగా వుంది. ఈ సమయంలో వెచ్చని తోడు వుంటే ఎంత బావుణ్ను! అనుకున్నాడు.

బీరువా పక్కన దాచిన హేవార్డ్స్ 5000 సీసా తీశాడు. ఫ్రిజ్‌లో నుంచి ఐస్‌క్యూబ్స్ తీసుకుని టీపాయ్ మీద పెట్టాడు. ముందుగానే తెచ్చి వుంచుకున్న వేయించిన మషాలా జీడిపప్పు ప్లేటులో పెట్టుకున్నాడు.



రెండు రౌండ్లు లాగించాడు. కొంచెం వెచ్చదనం వచ్చింది. వర్షం జోరు మరింత ఎక్కువయ్యింది. కడుపులో దూరిన మందు తన ప్రభావం చూపిస్తోంది. కాని ఆ వెచ్చదనం సరిపోదనిపించింది. అసలైన వెచ్చదనం నెచ్చెలి నులివెచ్చని కౌగిట్లోనే దొరుకుతుంది.

అతని మనసులో మృదుల మెదిలింది. పేరుకు తగ్గట్టే మృదువుగా ముట్టుకుంటే మాసిపోయేలా వుండేది.

ఆమెని తన పక్క మీదకు లాక్కు రావటానికి చాలా తంటాలు పడవలసి వచ్చింది. అసలే కాలేజీ అమ్మాయి. మొదట్లో చాలా బిడియంగా బెరుగ్గా వుండేది. కాలేజీలో అంతకన్న అందగత్తె ఎవరూ లేదనే చెప్పాలి!

తను చాలామంది అమ్మాయిల్ని ఇట్టే ఆకర్షించి వారం తిరక్కుండా పక్కమీదకు తెచ్చేసుకునేవాడు. రకరకాలుగా అనుభవించి, మోజు తీరిపోగానే ఎలాగో వదిలించేసుకునేవాడు. కొందర్ని డబ్బుతో, మరికొందర్ని గిఫ్టులతో మరికొందర్ని తన పర్సనాలిటీతో ఆకర్షించుకునేవాడు.

తనకి భగవంతుడు చక్కటి రూపాన్ని, ఒడ్డుపొడుగూ వర్చస్సు ఇచ్చాడు. అదే ఆడపిల్లల పాలిట శాపమయ్యింది. తనతో తన గదికి వచ్చిన అమ్మాయిలు సాలెగూట్లో చిక్కుకున్న పురుగుల్లా నాశనమై పోయారేగాని, తప్పించుకోలేక పోయారు.

అందరూ ఒక ఎత్తు, మృదుల ఒక ఎత్తు!

జీవితంలో ఎన్నడూ మరిచిపోలేని అపురూపమైన గాజుబొమ్మ మృదుల. ఆమె సౌందర్యం అసమానం. ఆమె లావణ్యం నిరుపమానం. టోటల్‌గా ఆమె శరీర సౌష్టవం అనిర్వచనీయం. ఆమెతోడి అనుభవం అసామాన్యం. ఆమెతో పొందు అనితర సాధ్యం. అది తనకి..తనకి మాత్రమే దక్కిన అపురూప వరం.

మృదులని తలచుకోగానే అతని నరాలు జివ్వున లాగాయి. మనసంతా కోరికతో నిండిపోయింది. అప్పటికప్పుడు ఎవరోక అమ్మాయి తనను వరించి పక్కలోకి వస్తే ఎంత బావుణ్ను!

ఎందరో అమ్మాయిల్ని అనుభవించిన తనకు అవసరమైన ఈ సమయంలో అమ్మాయి కరవైంది.

పోనీ బయటకు పోయి ఏ కాల్‌గర్ల్‌నైనా ఏర్పాటు చేసుకుందామంటే వర్షం ఎడతెరిపిలేకుండా బాదుతోంది.

క్షణక్షణానికీ చైతన్యలో కోరిక వటవృక్షంలా ఊడలు వేస్తోంది. మనసు అవుట్ ఆఫ్ కంట్రోల్లో వుంది. నిగ్రహించుకోవటం అసాధ్యమని తేలిపోయింది.

రెయిన్‌కోట్ తీసి వేసుకున్నాడు. రాయల్ ఎన్‌ఫీల్డ్ తాళం అందుకున్నాడు.

తలుపు తెరిచాడు. ఒక్కసారిగా చాలా వేగంగా ముఖానికి జల్లు కొట్టింది. తలుపు మూసెయ్యబోయి చటుక్కున ఆగిపోయాడు. అందుక్కారణం అందమైన ఆడపిల్ల!

గుమ్మం బయట వరండాలో నిల్చుని వుంది. చప్పగా తడిసిపోయి వుంది. చక్కటి అవయవ సంపదలు తడిసిన గుడ్డల్లో నుంచి పారదర్శకంగా కనిపిస్తున్నాయి. ఎక్కడ ఉండాల్సిన ఒంపుసొంపులు అక్కడున్నాయి. తడిసిన చీర నుండి నీళ్లు ధారాపాతంగా కార్తున్నాయి.

తన కళ్ళను తానే నమ్మలేకపోయాడు చైతన్య.

వెతకబోయిన తీగ కాళ్ళకు తగలడం, ఆడబోయిన తీర్థం ఎదురుకావటం, కాగల కార్యం గంధర్వులే తీర్చడం- అంటే ఇదేనేమో!

చైతన్యను చూసి ఆ అమ్మాయి ''వర్షం..ఒకేసారి ఎక్కువ కావటంతో మీ వరండాలో ఆగాను, తగ్గగానే వెళ్ళిపోతాను..'' అన్నది.

''ఫరవాలేదు, లోపలకు రండి..పాపం, బాగా తడిసిపోయినట్టున్నారు..'' అన్నాడు చైతన్య.

ఆమె సమాధానం చెప్పలేదు. మళ్ళీ రెట్టించాడు

చైతన్య.

వర్షం తీవ్రతలో ఎలాంటి మార్పు లేదు. అప్పట్లో తగ్గే సూచనలు కూడా కనిపించటం లేదు.

మళ్ళీ పిలిచాడు చైతన్య.

ఆమె తటపటాయిస్తూనే లోనికొచ్చింది. అప్పుడే ఆమె తన బిగి కౌగిట్లో నలిగిపోయినట్టు తనపక్కలోకి వచ్చేసినట్టు ఊహల్లో తేలిపోవటం మొదలెట్టాడు చైతన్య.

''మీరు బట్టలు మార్చుకోండి. ప్రస్తుతానికి నా లుంగీ, షర్టు ఇస్తాను. నేనింకా బ్రహ్మచారిని, చీరలు వగైరా లేవు'' చెప్పాడు చైతన్య. లుంగీ, టవలు, షర్టు అందించాడు.

ఆమె బిడియపడుతూ అలాగే వుండిపోయింది కొన్ని క్షణాలు. ముద్దగా తడిసిపోయిన దుస్తుల్లో అతని ముందు నిల్చుని వుండేకన్న, అతనిచ్చిన లుంగీ షర్టు ధరించటమే మంచిదనుకుందో ఏమో, అతనిచ్చిన పొడిగుడ్డలు అందుకుని పక్కగదిలోకి వెళ్ళింది.

కడుపులో మందు శరీరమంతా పాకి మంచి కిక్ ఇస్తున్న సమయంలో చక్కని చుక్క తన పక్కలోకి రాబోతున్నందుకు ఆనందంతో ఉక్కిరిబిక్కిరయ్యాడు చైతన్య.

వీధి తలుపు మూసేసి, ఆ అమ్మాయి బట్టలు మార్చుకుంటున్న గది దగ్గర ఆగాడు చైతన్య. తలుపులు తోశాడు. ఆమె లోపల బోల్టు వేసుకోలేదేమో, తెరుచుకున్నాయి.

శబ్దానికి వెనుతిరిగింది ఆమె.

సుడిగాలిలా ఆమెను చుట్టేశాడు చైతన్య. సరిగ్గా అప్పుడే తడిగుడ్డలు విప్పి లుంగీ చుట్టుకుంటుందామె.

''ఏమిటది? వదలండి..అరచి కేకలు వేస్తాను. ట్యూషన్‌కి వెళ్ళి వస్తుంటే వర్షం పట్టుకుంది. ఏదో మీ పంచన నిల్చున్న పాపానికి నన్నిలా అవమానిస్తారా?..వదలండి'' పెద్దగా అరిచిందామె. కాని ఆమె అరుపులు కుండపోతగా కురుస్తున్న వర్షం హోరులో, గాలి జోరులో, ఉరుముల మెరుపుల శబ్దాల్లో కలిసిపోయాయి.

చైతన్య ఆమెను రెండు చేతులతోనూ ఎత్తిగాల్లోకి లేపి తీసుకొచ్చి పరుపుమీద పడేశాడు. వెంటనే తనూ ఆమెని పైకి లేవనివ్వకుండా అదిమిపట్టి పక్కనే వాలిపోయాడు.

ఆమె కాసేపు ప్రతిఘటించింది. ఆమె శరీరంలోని సున్నితమైన అవయవాల్ని స్పృశిస్తూ ఆమెను చుట్టుముట్టి ఆమె శరీరాన్ని కొల్లగొట్టాడు చైతన్య. అతని బలం ముందు ఆమె ప్రతిఘటన ఎంతోసేపు నిలవలేదు.

క్షణక్షణానికి ఆమెపై అంచెలంచెలుగా విజయం సాధించి ఆమెను తనకనువుగా మలచుకున్నాడు. గత్యంతరం లేక ఆమె లొంగిపోయింది.

రెట్టించిన సంతోషంతో ఆమెను తనివి తీరా నలిపేస్తూ ఆమెను రాక్షసంగా అనుభవించాడు చైతన్య.

ఒకసారి కాదు, రెండుసార్లు..మూడుసార్లు..వర్షం తగ్గిపోయినా ఆమెను మాత్రం తెల్లవార్లు పక్క మీద నుంచి కదలనివ్వకుండా నలిపేశాడు చైతన్య. అలిసిసొలిసి ఎప్పటికో నిద్రపోయాడు. ఒళ్ళెరగకుండా

## A జోక్స్

### హనీమూన్

అయితే హనీమూన్‌కు సెలవు కావాలంటావ్!
ఎన్నిరోజులవుతుంది మీ హనీమూన్? అడిగాడు మేనేజర్.
మీరేచెప్పండి సార్! హనీమూన్‌కు ఎన్నిరోజులవుతుంది? అని వినయంగా అడిగాడు క్లర్క్.
నేనెలా చెప్పను? అమ్మాయిని చూడండే...

### రాత్రిళ్లు

రాత్రిళ్లు మావారికి నిద్రపట్టడంలేదు డాక్టర్‌గారు! అంది లీల.
అలా ఎప్పట్నుండి మేడమ్? అడిగాడు డాక్టర్.
మా చెల్లెలు ఊర్నించి వచ్చిన దగ్గర నుండి-
అసలు విషయం చెప్పిందా ఇల్లాలు.

– చింతలపూడి జయప్రకాష్ నారాయణ్
(కనిగిరి)

పొద్దెక్కేవరకు అలాగే పడి నిద్రపోయాడు.

అతనికి మెలకువ వచ్చేసరికి ఉదయం పదిగంటలైంది. మత్తుగా ఒళ్ళు విరుచుకున్నాడు. పక్కన ఆమె లేదు.

రాత్రి అనుభవం అతని మనసులో మెదిలి నరాలు జివ్వున లాగాయి.

కాలేజి పిల్ల! వచ్చి వచ్చి తన గూట్లోనే వాలింది. తను అనుభవించిన అమ్మాయిల లెక్కలో మరో అంకె పెరిగింది. విజయగర్వంతో నవ్వుకున్నాడు చైతన్య.

అతని మనసులో మృదుల మెదిలింది.

ఆమె కూడా తనంటే మొదట్లో మక్కువ చూపించలేదు. తనే ఆమెను గాలం వేసి పదిసార్లు దారికాచి, ఆమెను వెంటాడి ఆమెతో భంగపడి, చివరకు ఆమెను ప్రేమించిన పాపానికి ప్రాణత్యాగం చేస్తానని బెదిరించి-చివరకు ఆమె తన పట్ల ఆకర్షితురాలయ్యేలా చేసుకున్నాడు.

పిచ్చిపిల్ల! ఆరోజు తనకింకా గుర్తు. ఎంతో బలవంతం మీద ఆమెను తన గదికి తీసుకొచ్చాడు. మొదట్లో గదికి రానని ఎంతగానో వ్యతిరేకించింది. బాగా కట్టుబాట్ల మధ్య పెరిగిన పిల్ల! తల్లి తండ్రి అన్న గారాబంగా పెంచుకుంటున్న పిల్ల.

మొదట్లోనే విజృంభిస్తే బెదిరిపోతుందని, మెల్లిగా మచ్చిక చేసుకున్నాడు. రెండుమూడుసార్లు గదికి వచ్చి వెళ్ళాక, తనేమీ చెయ్యని బుద్ధిమంతుడని ఆమెకు నమ్మకం కలిగింది. తన మీద సదభిప్రాయం కుదిరింది.

అప్పుడు వల విసిరాడు తను. మొదట అస్సలు ఒప్పుకోలేదు. తను బతిమాలాడు. భంగపడ్డాడు.

''పెళ్ళికి ముందు ఇలాంటి సంబంధాలు నాకు నచ్చవు. నువ్వు మా వాళ్ళను కలిసి మాట్లాడు. వాళ్ళు ఒప్పుకుని మన పెళ్ళి జరిపించాక నీకు అడ్డు చెప్పకుండా నా సర్వస్వం అర్పించుకుంటాను.'' అన్నది కూల్‌గా.

''పెళ్ళయ్యాక చేసే పని ఒప్పు, పెళ్ళికాక ముందయితే తప్పా? అప్పుడు ఇప్పుడు మనమిద్దరమే కదా పక్క పంచుకునేది. పెళ్ళయ్యేవరకు నేనాగలేను మృదులా. నన్ను కనికరించకపోతే ఆత్మహత్య చేసుకుంటాను..'' మరోసారి అస్త్రం విసిరాడు తను.

ఆమె అప్పటికీ అంగీకరించలేదు.

తను చటుక్కున పళ్ళు కోసుకునే చాకునందుకుని చేతి మీద కోసుకున్నాడు.

అంతే! కెవ్వున కేకవేసి తన చేతి నుంచి చాకు లాగేసుకుంది మృదుల. తన గాయానికి కట్టుకట్టింది. ఏడ్చింది. ఇంకెప్పుడూ అలా చెయ్యవద్దంది. మాటివ్వమంది.

''నువ్వు నామాట విననప్పుడు నేను నీమాటెందుకు వినాలి?'' ఎదురు ప్రశ్న వేశాడు తను.

విధి లేక తన కోరిక తీర్చటానికి అంగీకరించింది. ఆమెతో పొందు స్వర్గతుల్యంగా అనిపించింది తనకు. ఎంతోకాలంగా అపురూపంగా దాచుకున్న కన్యాత్వాన్ని అంతకంటే అపురూపంగా అందించింది తనకు. మనసావాచా కర్మణా ప్రేమించిన మృదుల, తన కపట ప్రేమను నిజమని నమ్మి మోసపోయింది.




వారం రోజుల తర్వాత తను మరో అమ్మాయిని గదికి తెచ్చుకోవటం కళ్ళారా చూసింది. వెంటనే తన ఇంటి మీదికొచ్చి పడింది. తను చేసిన పనిని తీవ్రంగా ఖండించింది. తన మీద కోపంతో మండిపడింది.

తను తేలిగ్గా నవ్వేశాడు.

పెళ్ళి చేసుకోమని నిర్బంధించింది.

అవతలకు పొమ్మన్నాడు.

ఏడ్చింది. మొత్తుకుంది. బతిమా

లింది. తను దేనికే చలించలేదు. చివరికి శాపనార్థాలు పెట్టింది.

వెళ్ళిపోతూ ఆమె తనవంక చూసిన చూపు ఇప్పటికీ మరచిపోలేడు తను.

దెబ్బతిన్న పులిలా, ఆకలిగొన్న సివంగిలా, తన చూపులకే శక్తివుంటే నిన్ను భస్మం చేసేస్తాననన్నట్టుగా చూసింది.

ఆ తర్వాత ఆమె శాశ్వతంగా ఈలోకం వదిలి వెళ్ళిపోయింది.

ఆ వార్త విని తను షాకయ్యాడు. తను లొంగతీసుకున్న అమ్మాయిల్లో ఎవరూ జీవితాన్ని అంతం చేసుకోలేదు. కొందరు సీరియస్‌గా తీసుకున్నారు, తర్వాత ఆ సంగతి అంతటితో వదిలేశారు.

కొంతమంది చాలా కాజువల్‌గా తీసుకున్నారు. వాళ్లు సుఖపడ్డారు, తనని సుఖపెట్టారు. జస్ట్ ఎ నీడ్! బయలాజికల్ నీడ్! అంతవరకే.

నిజంగానే మృదుల మరణం తనని కృంగతీసింది. తనకు తారసపడ్డ అమ్మాయిల్లో అంత డీప్‌గా తనని ప్రేమించినవాళ్లు ఎవరూ కనపడలేదింతవరకు. అందుకేనేమో కొన్నాళ్ళ వరకు అమ్మాయిల జోలికి వెళ్ళ లేదు తను. దానికి ఇంకో కారణం కూడా వుంది!

ఎలా తెలిసిందో విషయాన్ని పసిగట్టాడు మృదుల అన్న! ఓ రాత్రి సమయంలో తనింటికొచ్చి రౌడీలతో చితక్కొట్టించాడు తనని. ఆసుపత్రిలో చేరాడు. నెల్లాళ్ళ వరకు గాయాలు మానలేదు. కాలు ఫ్రాక్చరయింది. మరో మూడు నెలలకుగాని కాలు సెట్ కాలేదు. ఇప్పటికీ కుడి కాలు అవుడే. ఎత్తివేస్తాడు అడుగు.

గబగబా లేచి ఆఫీసుకు తయారయ్యాడు చైతన్య.

ఎందుకో ఆరోజంతా మృదుల ఆలోచనలు తరిమాయి.

రాత్రి అమ్మాయి మంచి సుఖాన్నిచ్చింది. తను నిద్రలో పడ్డాక ఎప్పుడో వెళ్ళిపోయినట్టుంది. తను కూడా ఎవరినైనా రౌడీలను తీసుకొచ్చి కొట్టించదుకదా!

ఒక్కక్షణం వెన్నున చలిపుట్టింది చైతన్యకు. తను ఈ వూళ్లో ఓ ప్రయివేట్ కంపెనీలో పనిచేస్తున్నాడు. అమ్మ నాన్న రాజమండ్రిలో వున్నారు. ఈమధ్యనే చెల్లెలి పెళ్ళి చేశారు. తన పెళ్ళి కూడా చేసేస్తానంటే తనే పడనివ్వలేదు. పెళ్ళయితే ఇక లైఫ్ వుండదు. భార్య వచ్చాక తన సరదాలు శాశ్వతంగా ఫుల్‌స్టాప్! భార్యకే అంకితమైపోవాలి. తన ఒంటికి పడనిది.

తను భయపడ్డట్టు ఆమె బంధువులెవరూ తన మీద దాడి చెయ్యలేదు. భయపడి వుంటుంది. పెద్దవాళ్ళకు చెప్పటానికి! ఇంట్లో వస్తువులు ఎక్కడివక్కడే వున్నాయి. కాష్ కూడా ఏం పోలేదు. ఆమె కాల్‌గర్ల్ రకం కాదు. కాలేజీ అమ్మాయే అయివుంటుంది.

★★★

ఆర్నెలలు గడిచాయి. అమ్మ నాన్న ఒత్తిడితో పెళ్ళికి అంగీకరించాడు చైతన్య.

పెళ్లి కుదిరింది.

సరిగ్గా ఆరోజే పెళ్లి కూతురు బంధువులకి ఆకాశరామన్న ఉత్తరం వచ్చింది. అందులోని విషయం చదివి అందరకూ గంగవెర్రులెత్తాయి.

చైతన్యకు ఎయిడ్స్ వ్యాధి వుందని, కావాలంటే రక్తపరీక్ష చేయించి నిర్ధారణ చేసుకొమ్మనీ ఆ ఉత్తరం సారాంశం!

చైతన్యకు పిచ్చెత్తిపోయింది. అమ్మానాన్న గోలపెట్టారు. తనకలాంటి వ్యాధి లేదని వాదించాడుచైతన్య.

అయితే పెళ్ళి కూతురు బంధువులు పరీక్ష చేయించుకు తీరాలని పట్టుపట్టారు. చైతన్యకు పౌరుషమొచ్చింది.

ఎయిడ్స్ కోసం హెచ్.ఐ.వి. పరీక్ష చేయించాడు.

రక్తంలో హెచ్.ఐ.వి. పాజిటివ్ వచ్చింది. అతనికి ఎయిడ్స్ వ్యాధి సోకినట్టు నిర్ధారణ అయిపోయింది.

క్షణాల్లో బంధువర్గమంతా పాకిపోయిందీ వార్త-దావానలంలా.

మొదలు నరికిన చెట్టులా కూలిపోయాడు చైతన్య.

మృదుల శాపనార్థం నిజమయ్యిందా? అతనిలో పశ్చాత్తాపం నిలువెల్లా దహించివేసింది.

అయితే అతనికి ఎప్పటికీ తెలియని నిజమొకటి ఉంది!

అది-వర్షం కురిసిన రాత్రి చైతన్య అనుభవించిన స్త్రీ-ఎయిడ్స్ వ్యాధితో బాధపడుతున్న వేశ్య!

ఇంకో నగ్నసత్యం-ఆమెను ప్రయోగించింది మృదుల అన్న!- అతనే ఆకాశరామన్న!

★

## నిత్య యవ్వనం కావాలంటే సెక్సే మందు

వయస్సు మీద పడుతున్నా కూడా యంగ్‌గా కన్పించాలనుకుంటున్నారా? అందుకోసం మీకు సర్జరీలు, ఫేస్‌లిఫ్టులు అక్కరలేదు. వారానికి కనీసం నాలుగు సార్లు సెక్స్‌లో పాల్గొనండి అంటున్నాడు డాక్టర్ డేవిడ్ వీక్స్. అమెరికాకు చెందిన డాక్టర్ వీక్స్ ప్రఖ్యాత న్యూరో సైకాలజిస్ట్. ఆయన పది సంవత్సరాలుగా ఇదే విషయం మీద పరిశోధనలు చేసాడు. ఆయన అంటాడు కదా ''ఎవరైతే సంతృప్తికరమైన సెక్స్ జీవితాన్ని అనుభవిస్తారో వారు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంతో, అందంతో తొణికిస లాడుతూ వుంటారు.''



బ్రిటన్, యూరప్, అమెరికాకు చెందిన దాదాపు మూడువేల ఐదువందల మందిని డాక్టర్ వీక్స్ ఇంటర్వ్యూ చేసి పరిశోధించగా తేలిందేమిటంటే వారానికి కనీసం నాలుగు సార్లు సెక్స్‌లో పాల్గొన్నవాళ్ళు మిగతా వాళ్లకంటే అందంగా, ఆరోగ్యంగా కన్పిస్తారట. సంతృప్తికరమైన సెక్స్ జీవితం గడిపే స్త్రీలు తమ నిజమైన వయస్సుకంటే కనీసం పది సంవత్సరాలు చిన్నగా కన్పిస్తారట.

డాక్టర్ వీక్స్ ప్రకారం-సెక్స్ సమయంలో మానవశరీరంలో గ్రోత్ హార్మోనులు మరియూ ఎండార్ఫిన్లలాంటి కెమికల్స్ ఉత్పత్తి అవుతాయి... ఆ కెమికల్స్ మైండ్‌కు, శరీరానికీ ఎంతో మేలు చేస్తాయి. స్త్రీకి భావప్రాప్తి సమయంలో 'ఆక్సిటోసిన్' అనే హార్మోన్ రిలీజ్ అవుతుంది. ఈ హార్మోను స్త్రీల మెదడులోని ఎమోషనల్ కేంద్రం మీద ప్రభావం చూపుతుంది.

ఏ మగవాడయితే తరచూ తన పార్టనర్‌కు సెక్స్ సమయంలో భావప్రాప్తి కలిగించి 'ఆక్సిటోసిన్' హార్మోనును ఉత్తేజితం చేస్తాడో అతడు ఆమె నుంచి బ్రహ్మాండమైన అనుభూతిని, ప్రేమనూ పొందుతాడు.

ఆహారం, ఎక్సర్‌సైజ్, సెక్స్ ఈ మూడింటినీ క్రమబద్ధంగా వినియోగించుకుంటే, మనిషి నిత్యయవ్వనంగా వుండవచ్చంటాడు డాక్టర్ వీక్స్. ఆందోళనా, వత్తిడులే మనిషిని తొందరగా ముసలితనం వైపు నెడతాయి. 'సెక్సే దీనికి మంచి మందు' అనే డాక్టర్ వీక్స్ సెక్స్ అంటే బజార్లో దొరికే సెక్స్ కాదు..పరిపూర్ణమైన ప్రేమ, అనురాగంతో సెక్స్‌లో పాల్గొంటే అద్భుతమైన ఫలితాలు వస్తాయంటున్నాడు.

-ఆదెళ్ళ